ఆర్తరక్షామణి

ఇది-

రాజమహేంద్రవరమునందలి దొరతనమువారి

మొదటితరగతి కళాశాలయందు

నాంధ్రోపాధ్యాయుఁడుగనుండి విశ్రాంతి నొందియున్న

'సూక్తిసుధానిధి'

వద్దాది సుబ్బారాయ కవిశేఖరుఁడు

రచించినది.

మొదటికూర్పు 1000 ప్రతులు.

రాజన్ ఎలెక్ట్రిక్ ప్రెస్‌నందు ముద్రితము,

రాజమహేంద్రవరము.

1935

 [వెల రు 0—4—0

శ్రీరస్తు.

శ్రీపరమాత్మనే నమః

అ వ తా రి క

మహాజనులారా! సంసారసముద్రమున మునిఁగి యుక్కిరి బిక్కిరి యగుచుండు మానవకోటి, కొంచెము తల యెత్తి యూపిరి పుచ్చుకొనుచు విశ్రాంతి నొందుట కనుకూలముగా లోకోపకారపరాయణులు జ్ఞాననిధులు మహాత్ములు పరమార్థసాధకము లగుబహుగ్రంథములు రచియించి కీర్తిశరీరముతోఁ దేజరిల్లుచున్నవారు; వారెల్ల విరచించినగ్రంథము లన్నిటియందు నాబాలగోపాలము సర్వజనాహ్లాదసంధాయకము లయి విలసిల్లుగ్రంథరాజములు మూఁడు. అవియే భారత భాగవత రామాయణములు. సాధారణముగ నీ మూఁడిటి యందలి యంశములను స్వీకరించియే యాంధ్రగీర్వాణమహాకవులనేకులు సరసము లయినసుప్రసిద్ధకావ్యనాటకములను గల్పించి వాసి కెక్కినవారు.

భారతకథయందు నాకుఁ గలప్రీతిచేత భట్టనారాయణమహాకవిప్రణీత మగువేణీసంహార మనుసంస్కృతనాటకము నేను గొన్నిసంవత్సరములక్రిందటఁ దెలిఁగించి యాంధ్రమహాజనులమన్ననకు భాజనము గాఁ జాలితిని. అట్లే భాగవతమునందలిపరమభక్తిం జేసి శ్రీకృష్ణభగవానునిమహిమాదులను బొగడుచు ముందుగ నందనందనశతకము, పదపడి యాపదుద్ధారకశతకము విరచించి ప్రకటించితిని.

ఇప్పుడు శ్రీమద్రామాయణ మనునాధికావ్యము ననుసరించి తారక నాముఁ డగు శ్రీరామచంద్రునిసుగుణముల సంకీర్తనము సేయుచు భగవదనుగ్రహమున నాకుఁ దోఁచినకల్పనాదులతో నీయార్తరక్షామణి రచియించితిని. ఇందలిపద్యభావములు పెక్కులు చదువరులకు రామాయణకథాంశముల జ్ఞప్తికిఁ దేఁజాలినవిగా నుండును. శ్రీరామచంద్రునిభక్తజనుల కీకృతి యత్యంతముదావహము, హృదయాకర్షకము కాఁగల దని నావిశ్వాసము.

రాజమహేంద్రవరవాస్తవ్యుఁడు కీ. శే. ముడుంబ కృష్ణమాచార్యుల సత్పుత్రుఁడు ప్రతివర్షముఁ జైత్రశుద్ధనవమిని శ్రీ సీతారామ కల్యాణమహోత్సవము హరికథాకాలక్షేపాదులతో నతివైభవమున నిజభవనమున జరిగించుబాలభక్తుఁడు, శ్రీరామాచార్యుఁ డీభావ సంవత్సర ఫాల్గునమాసాంతమున నొక్కనాఁ డార్తరక్షామణిలోని కొన్నిపద్యము లర్థసహితముగ నాకడ నాలకించి, యువసంవత్సరచైత్రమునఁ దాను జరుపనున్నకల్యాణోత్సవమున కేతత్కృతిపఠన మొక యంగము గావలయు ననుత్సాహముతో ముద్రాభృతి నొసఁగి, శీఘ్రగతి నీకృతిఁ బ్రకటింపఁ గోరెను. ఈ కోరికయే పూర్వోక్తమగు నావిశ్వాసమునకు ముఖ్యకారణము.

బాలభక్తుఁ డగు నీశ్రీరామాచార్యునిచేత స్థాపిత మయిన శ్రీమద్భగవద్భారతసేవాసమాజ మఖిలజనమనోరంజక మగుచు నాచంద్రార్కము వర్ధిల్లుఁ గాక.

ఈ యార్తరక్షామణి నితఃపూర్వము సుప్రసిద్ధ మగుతమ యాంధ్రసాహిత్యపరిషత్పత్రికయందుఁ బ్రకటించిన తత్సంపాదకులకు మత్కృతజ్ఞతాపూర్వకవందనములు. అగ్రజ యగుభక్తచింతామణి, నార్తరక్షామణి యనవరత మనువర్తించుఁ గాక.

శా. ఆమంత్రించుచుఁ దారకాఖ్యుఁ బ్రతిపద్యం బాత్తరత్నామణీ
రామా యంచు రచించునాదుకృతి, శ్రీరామేందుకల్యాణ మ
త్యామోదంబునఁ జైత్రచైత్రము స్వగేహంబందుఁ గావించుశ్రీ
రామాచార్యుఁడు వేఁడె, ముద్రిత మొనర్పన్ భక్తి భావన్ దుదిన్.

క. శ్రీరామాచార్యుఁడు కౌ
మారవయస్కుండు యువను మచ్ఛతకము స్వో
దారత ముద్రిత మొనరిచి,
శ్రీరాముని పెండ్లి విందుఁ జేసె బుధులకున్.

ఆ. తనముదుంబకులము ధన్యమై వర్ధిల్ల
భక్తి రామచంద్రపాదయుగళి
సేవ శైశవాది సేయురామాచార్యుఁ
డఖిలశుభసమృద్ధి నలరు సతతము.

వడ్డాది సుబ్బారాయఁడు.

శ్రీరస్తు

శ్రీపరమాత్మనే నమః

ఆర్తరక్షామణి.

శ్రీసీతాజలజేక్షణాహృదయరాజీవస్ఫురద్ద్యోమణీ !
కౌసల్యోదరశుక్తిమౌక్తికమణీ ! కల్యాణచింతామణీ !
వ్యాసాదిస్తుతిపాత్రపాలకమణీ ! వాల్మీకిసత్కృత్యుప
న్యాసాకల్పమణీ ! తమస్తరణీ ! రామా ! యార్తరక్షామణీ.

ఉ. అవివంశంబున భారతక్షితి నయోధ్యన్ మర్త్యతం దేరి తను
ద్భవమై, పంక్తిరథుండు తండ్రిగఁ, దత్కౌసల్య తల్లింగ, గౌ
రవ మారంగఁ జెరింగి, సీత సతిగా, రాజై చిరం బేలితీ
వవనిన్, భక్తి భజింప నేఁడుఁ బ్రజ; రామా! యార్తరక్షామణీ. ౨

మ. జనసందోహ మరూపుఁ గన్గొన నదక్షం బంచు విశ్వంభరుం
డను పొందం దను భక్తిఁ గొల్చి ప్రజ, నైకాపత్కరంబుం దరిం
పను సంసారము, ధారిణిన్ వెలసె భాస్వద్వంశరాణ్మౌళి యై-
యనుచుం బ్రార్థ్యులు; నీవ తత్ప్రభువు; రామా! యార్తరక్షామణీ.

శా. శ్రీనాథుం డని, చిన్మయుం డని, ఋషిశ్రేష్ఠుల్ ప్రశంసించరే
లో నిన్నొక్కని? సూర్యచంద్రకులజుల్ లోఁతుల్ నృపుల్ లేరె? యం
దేనిం గాని వచించిరే యటు? మహోత్కృష్టక్రియల్ సల్పరే
యానాఁ డాప్రభు? లీవు శ్రీహరివె; రామా! యార్తరక్షామణీ. ౪

మ. తనయుల్ సల్పినతప్పు లెప్పగిదినైన దండ్రుల్ దయం దిద్దుకొం,
డ్రనిశంబున్ క్షమియించి; నీవ గుఱి యిం; దారావణబ్రహ్మకున్
వనజాతాసనుఁ డిడ్డ చెడ్డవరముల్ పాటించి, లోకంబు లో
మ, నరుం డైతి, వికుంఠధాముఁడవు; రామా! యార్తరక్షామణీ. ౬

శా. వైకుంఠంబునఁ దావకప్రియతమద్వాఃపాలకుల్ శప్తులై
శోకింపం గని, వారి కిర్వురకుఁ దచ్ఛుద్ధాంతసేవాస్థితిన్
జేకూర్పం గద, యెత్తె మర్త్యతనువున్ నీకుం దటస్థించె; నో
రా! కారుణ్యము; రాయి పాలకయి; రామా! యార్తరక్షామణీ.

మ. నరు లాహారమె కాన, వారివలనన్ నాశంబు రా దన్మతిన్
వరవాదంబున వారి రావణుఁడు చేర్పం డయ్యె; వాదించినన్
నరులే కావున నట్లె వానరుల; దానం దత్సురుల్ వానరుల్,
హరి నీ వౌట, ఘటిల్లెఁ దద్వధకు; రామా! యార్తరక్షామణీ. ౮

మ. భువనక్షోభము రావణాదిదనుజుల్ పూర్వంబు గావించి; ర
ట్లవుటన్ వారల దూషణంబు పొసరిం; తో్రఁ గాని, నీయట్టిసా
ధ్వవనుం డౌనవతారమూర్తి భువియం దావిర్భవింపం గతం
బవుటన్, వారల కొప్పు భూషణము; రామా! యార్తరక్షామణీ. ౯

మ. అవతారంబులఁ దర్జనీప్రభృతు లౌహస్త్రాంగుళంబుల్ బలెన్,
హావణిల్లున్ వరుసన్ మనోహరపురామాభిఖ్య మూఁడున్నతిన్;
మివులన్ మూఁడిట మధ్యమంబువలెనే మించుం ద్వదీయంబు హా
ర్యవతారంబు, మహోత్తమం బగుచు; రామా! యార్తరక్షామణీ.

మ. బిరుదుం బొందెను దారకం బనుచు నీపే; రద్రిరాట్కన్య కీ
శ్వరుఁ డద్దానిమహాప్రభావ ముపదేశం బిచ్చెఁ; గాశీపురిన్
మరణంబప్పుడు ద్రిప్పు దేహికుడికర్ణంబందుఁ దద్వర్ణముల్
హరుఁ డూఁదుం; బరమాత్మ నీ వరయ; రామా! యార్తరక్షామణీ.

శా. కాంతారాంతరవాసు లౌఋషులు, స్వర్గస్థాదు లస్వప్ను, ల
శ్రాంతంబున్, బహుభంగులం దమకు దుష్కృత్యాదసంతాన మ
త్యంతంబుం బొనరించుబాధ లుడుపం బ్రార్థింప, మర్త్యుండ వై;
తంతే కాని, నిజానకున్ హరివి; రామా! యార్తరక్షామణీ. ౧౧

శా. సీతన్ సృష్టికి మూలప్రకృతి గాఁ, జిత్సత్సుఖాత్మం బరం
జ్యోతిం గా నిను నెంచి, జ్ఞాననిధు లౌయోగుల్, దశాస్యాదిదు
ర్దైతేయోద్ధతులం బోకార్చి బుధబాధం బాపఁ, బృథ్విన్ నరుం
డైతం, బ్రాత్మ నెఱింగి నీమహిమ; రామా! యార్తరక్షామణీ. ౧౨

శా. నీ వాపుట్టినచైత్రశుద్ధనవమిన్ సీతాంబకల్యాణముం
గావిం తెల్లరు, భారతక్షితిఁ బురగ్రామంబులం బల్లెలన్;
భావింపన్ నిను నుంత్రు బిడ్డలకు నీనామంబుఁ బ్రేమించి; భ
క్త్యావేశావహదై వరత్నమవు; రామా! యార్తరక్షామణీ. ౧౩

శా. స్త్రీలోకంబున కొజ్జబంతియ గదా సీతాచరిత్రం; బళే
బాలప్రాయమునుండి పూరుషులకుం ద్వత్పూతచారిత్రమున్;
భూలోకంబు తరింపఁ బుట్టితిరి నీవున్, నీకళత్రంబు; మీ
రాలక్ష్మీకమలేక్షణుల్; నిజము; రామా! యార్తరక్షామణీ. ౧౪

మ. తమకే నన్యులకేని కష్టములు ప్రాప్తం బౌతఱిన్, గ్రూరకృ
త్యము నేఁ బాపపుఁగర్మమేని, కనిన స్థాలించినప్పున్, మహా
యమబాధం బడుప్రాణిఁ గన్నపుడు, నైకాపత్తులన్, నీదునా
మమె కా, మానవు లుచ్చరించెదరు; రామా! యార్తరక్షామణీ. ౧౫

మ. హృదయస్థం బగుసర్వకల్మషముఁ బై కేగంగ, నాద్యక్షరం
బు దెఱిన్ ముందలవాఁకిటిన్, సరగునన్ మాయున్ ద్వితీయంబు, లో
నది వెండిం జొరకుండఁ; దారకము నా, నాఖ్యం ద్వదీయంబు, నే
నదియే కారణ మంచు నెంచెదను; రామా! యార్తరక్షామణీ. ౧౬

మ. కలుషప్రాయపుజీవనంబును ద్రుటిం గావించెదుం స్వచ్ఛముం
దలఁపంగాఁ గతకంబు వోలెను భవన్నామంబు భవ్యంబు; మ
ర్త్యులకున్ మన్గడ నక్క ఔసకలముం దొర్దొర్తఁ గల్పించి తీ;
వలసుల్ కానరు దాని వాడుకొన; రామా! యార్తరక్షామణీ ౧౭

శా. మీవంశంబున కాద్యుఁ డౌరవి, పవల్ మింటం గనం వచ్చుచుం,
గావించుం దన వేయిచేతులను సంతాపంబు లోకాళి; కిం
కీవో, కానఁగరాకయుం, బగలు రేయిం ధాత్రిఁ జందాంకితం
బై వెల్గొందెదు పేరఁ గూర్తైలమి; రామా! యార్తరక్షామణీ. ౧౮

శా. మాలల్ మాదిగబోయవాండ్రు మొదలౌ మర్త్యాధమవ్రాతముల్
మైలం బాసి తరింప వేఱు గలదే మార్గంబు? నీనామమే
మే లౌమంత్రము వాండ్ర; కిందు గుఱి వాల్మీకుండె; హేమంబు గా
దా లోహంబును స్పర్శవేధి? రఘురామా! యార్తరక్షామణీ. ౧౯

మ. తలక్రిం దైనను మంచివిత్తు, ఫలవంతం బైననేలన్ మహా
ఫల మీఁ జాలు; మరామరా యనుచు నవ్వాల్మీకి నీనామముం
దలపైఁ బుట్టలు వెట్టునట్టు జపముం దాఁ జల్పి, కల్పించెఁ గా
వ్యలలామంబు, భవచ్చరిత్రమును; రామా! యార్తరక్షామణీ. ౨౦

మ. అమరించెం గవి వేయి కొక్కటిగ, గాయత్రీమహామంత్రరా
జమువర్ణంబులు; నాలు గిర్వది సహస్రంబుల్ ఋషిప్రోక్తముల్
విమలత్వచ్చరితంపుశ్లోకములు; తద్విఖ్యాతసత్కావ్య మా
ద్యము, చాటుం జగతిం భవన్మహిమ; రామా! యార్తరక్షామణీ.

మ. చెదపుర్వుల్ మెయిఁ బుట్ట వెట్టఁ, దపముం సిద్ధింపఁ గావించి, శా
రద నాల్కం నిల, నూఁద నారదుఁడు కర్ణంబందు, వాల్మీకి, బ్ర
హ్మదయం సర్వ మెఱింగి నీచరితఁ, గావ్యం బల్లి దా మోక్షసం
పదఁ జూఱాడె; మనుష్యమాత్రుఁడవె? రామా! యార్తరక్షామణీ.

శా. *నీ వత్త్రోల్కావి కర్థమే, నవనియేనిన్, దానముం జేసి యుం
దో విఘ్నం డనిపించుకో ననినఁ, దద్యోగీంద్రుఁ డాద్యం గృతిన్,
గావింపండు భవద్భవంబునకు వెన్కన్; జ్ఞాననేత్రంబునన్
భావిం గాంచి రచించె నందు రది; రామా! యార్తరక్షామణీ. ౨౩

శా. కౌపీనంబును నార గట్టఁ, గసురుల్ గాయల్ దినన్, బండుకోఁ
జాఁపల్ పూరివి, యుండ నాకుగుడిసెల్, సన్యాసి కొం డేల? మో
క్షాపేక్షన్ రచియించె నీచరితఁ గావ్యం బాది వాల్మీకి, ని
న్నాపద్మాపతి గా నెఱింగి మది; రామా! యార్తరక్షామణీ. ౨౪

మ. కవులందుం గనుపట్టుఁ గొందఱయెడం గక్కుర్తి; వారల్ ప్రశం
స విశేషంబుగ మర్త్యు, స్వర్గతకు మించన్ జేయుచుం; ద్రండునన్
రవకున్ రాతికి భేద మేమి తెలియన్ రామిన్, మహర్షిద్వ్యకా
వ్యవిభున్ నిన్, నరుఁ డందు రొక్కొకరు; రామా! యార్త
రక్షామణీ. ౨౫

మ. ముని యయ్యెం గవి యయ్యె బోయ, జపమున్ మున్ నల్పి నీనా
[మమున్;
గనె సీతం గపి, కంధి దాఁటి చులుకం, గ్రైఁ దాల్చి నీముద్ర; నిన్
మనమందున్ మనుజుండు పెట్టుకొని, సంసారార్ణవం బీఁది, చ
య్యన ముక్తిం గను,నిశ్చయంబుగను; రామా! యార్తరక్షామణీ.

పా ఠాం త ర ము.

శా. *నీ వత్త్రోల్కావి కర్థమే, నవని॰యేనిం, దానముం జేసి యుం
దో విఘ్నం డనిపించుకో ననినఁ, గన్గొకే నినుం, దత్కృతిన్
గావించెం, గథ దెల్ప నారదుఁడు, ప్రజ్ఞన్ బ్రహ్మ యోఁగా, నత
డావాగ్దేవి వసింప నాల్కకొన; రామా! యార్తరక్షామణీ. ౨

మ. శ్రుతులున్ శాస్త్రములుం బురాణములు, దారుల్ మంచికై మ
[ర్త్యసం
తతికిం జూపు హితోక్తులన్; నడిచి తన్మార్గంబులందున్ మను
ష్యత ధన్యం బొనరించుకొంట కుపదేశంబీయఁ గష్టాలకుం
బ్రతు కీవంతయు ధారవోసితివి; రామా! యార్తరక్షామణీ. ౨౭

మ. వడుగుంగుఱ్ఱఁడవై వసిష్ఠజనకుల్ వంపంగ, సైదోడు వెం
బడి రాఁ, గౌశికుసల్పుజన్నమును గావం బోయి, మారీచునిన్
జడధిన్ వ్రాల్చి, సుబాహుఁ గూల్చితివి, తన్మౌనిప్రసాదంబునం
బడయం గాంచి మహాస్త్రశస్త్రములు; రామా! యార్తరక్షామణీ.

మ. పదధూళిన్ శిల భామ యయ్యెఁ; బ్రబలుల్ పైకెత్త శక్యంబు గా
నిది, విల్లెక్కిడుచోఁ దునింగె; నృపులన్ వెన్నాడి ముయ్యేడుమా
ర్లు, దలల్ గొట్టినదిట్ట, నీయెదురఁ గేల్మోడ్చెన్; జరిత్రంబు నీ
యది చిత్రం, బతిమానుషంబు గద; రామా! యార్తరక్షామణీ. ౨౯

మ. వనితం జంపిన, నద్ది శూరతకు లోపం బంచు, దుశ్శీల శూ
ర్పణఖం బుచ్చితి చెక్కి ముక్కుసెవు; లుగ్రిం దాటకం, బ్రహ్మఘా
తిని గానన్, గురునానతిం గెడపి ఖ్యాతిం గాంచి, తాబాల్య మ
త్యనఘశ్లాఘ్యగుణాకరుండ వని; రామా! యార్తరక్షామణీ. ౩౦

మ. తల దంష్ట్రాగర మంత పిండినఫణీంద్రంబుం బలెం, బుచ్ఛమం
దలిము ల్లూడ్చినమండ్రగబ్బవలె, హస్తంబందు బల్గండ్రగో
డ్డలి చూపట్టెడురాముఁ డొప్పె, విలుతోడం జేతఁ దత్తేజ మీ
వలనాఁ డధ్వమునందు నాఁచికొన; రామా! యార్తరక్షామణీ. ౩౧

మ. భవుఁ డేమేఁ దలపెట్టెనే నిజధనుర్భంగప్రసంగంబు, భా
ర్గవరాముండు మహాభిమానమున మార్గంబం దెదుర్కొ నినున్
శివశిష్యుండ నటంచు ? నందులకు నీచేఁ గాంచె నాతండు త
గ్గవమానంబును, గర్వభంగమును; రామా! యార్తరక్షామణీ. ౩౨

మ. పునుకల్ పేరిచి భూమినుండి దివికిం బోఁ బన్ను పెన్నిచ్చెనన్,
దునుకల్ చేసెను, వీఁక నెక్కిడినసీతూ పొందు, ద్వీపస్థులై
తినుచున్ మర్త్యులఁ, ద్రుళ్లుప్రల్లదుల, ద్రుంచెంచెన్ మహోండున్,
[దమున్
మనుపన్ భార్గవుఁ, డబ్ధి, వేఁడ నిను; రామా! యార్తరక్షామణీ. ౩౩

శా, కైకం దూఱుట నీదుచిత్తమునకుం గష్టంబుగాఁ దోఁచినన్,
లోకుల్ మానరు; తల్లి కెక్కుడుగఁ దన్నుం గాంచుచోఁ, దొత్తువా
కాకర్ణించి, నిజేశుఁ గోడ్పఱిచి, నీ కారణ్యవాసంబు దా
నాకాంక్షించి, వరంబు గాఁ బడసె; రామా! యార్తరక్షామణీ. ౩౪

మ. భవదీయానుజలక్ష్మణుండు, మును నీపై నైనపెన్పాఁపతే
నవతారం బనిపించె, బుస్సని, యతం డాతంద్రిపైఁ, గైకపై,
పావిచే నగ్గియుఁ బోలె మండి, వనవాసాజ్ఞాశ్రుతిన్ వీఁకమై;
నవినాభావము నీకు నాతనికి; రామా! యార్తరక్షామణీ. ౩౫

మ. మణిసింహాసన మెక్కుపాదములకుం బాటిల్లె శైలాధిరో
హణ; మూనెన్ మఱిపాల్ జడల్, మకుటభూషార్హాంగకం ;బుత్తర
క్షణమం దాన దెఱుంగ రెవ్వరు; భవత్సంసిద్ధపట్టోత్సవం
బణఁగారెన్ క్షణదాంత మాసరికి; రామా! యార్తరక్షామణీ. ౩౬

మ. నది దాఁటించె గుహుండు మున్; శబరి పండ్లం బెట్టెఁ దర్వాత; న
ప్పిదపన్ భానుజుతోడ నేస్తమును గల్పించెన్ హనూమంతుఁ; డి
య్యది యిమ్మేఁటికి సాటి గాదు త్వదరణ్యావాసవృత్తంబులం;
దది, య, ద్దయ్యది, భక్తిపూతములు; రామా! యార్తరక్షామణీ.

మ. తలవాకింటి నెఱుంగనట్టిసతి, కాంతారంబులన్ మెట్టఁగా
వలసెన్; బే ర్వని యుల్కుభీరువు, నిలం బాటిల్లె నేతచ్చరా
రులమధ్యంబున; హా! విధిం గడవ నేరుం జాల; రంతఃపురిన్
మలయం బుట్టినసీత కెట్టిగతి; రామా! యార్తరక్షామణీ. ౩౮

శా. ప్రాసాదోర్ధ్వము పర్ణశాల, పరివారం బుగ్రసత్త్వౌఘముల్,
ఘాసంబుం జొరువాకుఁ బట్టుఁబఱుపుల్, కందాది రాజాన్న, మహా
వాసంబుల్ వని, వల్కలంబులు జరీవస్త్రంబులున్ నీకుఁ గా,
హా! సీతాయుతిఁ బుచ్చి తేం డ్లెటులు? రామా! యార్తరక్షామణీ. ౩౯

శా. చేతం జాపము, మేన వల్కలములున్, శీర్షంబునందుం జడల్,
సీతాలక్ష్మణు లుండ ముందు వెనుకన్, జెల్లింపఁ బిత్రాజ్ఞ, దు
ర్దైతేయోగ్రమృగేంద్రకంటకభయస్థానాటవిన్, వీతశం
కాతంకస్థితి సంచరించితివి; రామా! యార్తరక్షామణీ. ౪౦

మ. నెలజాలం దనరారుకుట్టిమములన్ మెట్టంగఁ బన్పడ్డ నీ
లలనారత్నము, నీవుఁ, దమ్ముఁడును, ముండ్లం గండ్ల నేలీల వ
ర్తిలఁగాఁ జాలితి? రేఁ దలంచెదను, గూర్మిన్ బంధుతన్, నేలతో
య్యాలి మీకిమ్మొనరించెఁ గాన నని; రామా! యార్తరక్షామణీ. ౪౧

మ. అటవీసంచరణంబు సత్యమును వంశాచారమే నీకు; బా
సటగాఁ జంద్రమతీసతీమణి, హరిశ్చంద్రుండు లేఁగందుతో
నెటు కష్టంపడె; యుష్మదస్త్రగురుఁ డీ వృత్తాంత మాద్యంతముం
బటు వౌఁ దెల్పను బూనఁగ్రుచ్చినటు; రామా! యార్తరక్షామణీ.

మ. అకటా! యర్వదివేలయేడున మహాయోగంబు సాగించి, పు
త్రికులం బంక్తిరథుండు గాంచి, తుదకుం బ్రాణాలు నీమీఁదఁ బె
ట్టుక, హా! రామ! యటంచు మై దొరఁగె నందుర్; మేలెకా, మోక్షదా
యక, మాతారకమంత్ర మబ్బెఁ దుది; రామా! యార్తరక్షామణీ.

మ. కనినన్ నల్వురు సూనులం దశరథక్ష్మాభర్త, కట్టా! భవ
జ్జనకుం, డొందె నపుత్రసన్నిధి మృతిన్ శాపంబుచేఁ; బాపపుం
బని, యేదైన నెఱుంగకే సలిపినన్, బ్రాపింత్రు వా రాఫలం
బనఁ, దాశ్కాణగఁ దోఁచుఁ దన్మృగయ; రామా! యార్తరక్షామణీ.

మ. పదుమూఁ డేఁడులు, పుష్పపల్లవరణత్త్వైకాదికందర్పసం
పద కేకాస్పద మైనకాన, విలసద్భార్యాయుతిన్, బ్రహ్మచ
ర్యదశం, గాలము పుచ్చుమానవుఁ డెవం డన్యుండు ప్రాయంబునన్;
మది నిన్నెంతు నధోక్షజుం డనియె; రామా! యార్తరక్షామణీ. ౨౫

మ. ఎలుఁగుంగోఁడ్డులొ, కొండముచ్చులొ, మఱిం కేకోఁతులో, రావణుం
గెలువన్ సాయము లంకఁ గల్గె; నడవిన్ నీ వొంటివై మానవా
దులఁ బద్నాలుగు వేగురన్ రణమునం దుంపన్ సమర్థుండ వై;
తలవే యప్పని మర్త్యమాత్రునకు? రామా! యార్తరక్షామణీ.

మ. అడవిం బగ్గున మండుచుండ ననివార్యత్వత్ప్రతాపానలం,
బెడగా నూడనిఁబాడ కాశరగణం, బేతెంచి పై దూఁకెడున్,
మిడుతల్ దండకఁ దత్స్వరూపమున జన్మింపంగఁ బోలున్; భయం
పడ కొండే నటు మూఁగి మ్రగ్గెడు నె? రామా! యార్తరక్షామణీ.

మ. అరిశేషం బగునం డ్రిపాయకర; మ ట్లాతాటకాపుత్రులి
ర్వురలోఁ ద్రుంచి సుబాహువున్, మిగిలెచెం గ్రూరాత్ము మారీచు నీ
మరుదస్త్రం; బెడఁబాటు వానికతనం బాటిల్లె నీ కింతికిన్;
హరిణం బై కనుఁ బ్రామె వాఁడె గద; రామా! యార్తరక్షామణీ.

శా. ద్యోవీథిన్ వడి రావణుండు గొని పో, దుఃఖార్తయై సీత, తన్
గావం గూయిడ, దాయఁ దాఁకి, తెగి తెక్కల్, కూలి, వేచావనై,
త్రోవం దోఁచుజటాయునంత్యవిధిఁ బుత్రుండుం బలెం జల్పి; తా
హా! విశ్వైకకృతజ్ఞతానిధివి; రామా! యార్తరక్షామణీ. ౨౯

శా. ప్రారంభంబున సర్వకార్యముల భావ్యర్థంబు చూపట్టెడున్
జూ, రూపింపఁగ; రావణాసురుఁడు గొంచుంబోయి యానాఁ డశో
కారామంబున భూమిజాత నిడినాఁ, డారామశోకంబు చ
ల్లాఱున్ వేయన సన్నిమిత్త మది; రామా! యార్తరక్షామణీ. ౩౦

మ. నరమాత్రోచితవర్తనంబులును గానన్ రాకపో, వెంచ నీ
చరితంబందును; మాయలేడివెనుకం జాపంబుతోఁ బోవె? బం
గరుజిం కుండునె? కొండగుండు లగలంగా నేడ్చి తీ వాలికై ;
యరయన్ నీ వొకమాయమానిసివి; రామా! యార్తరక్షామణీ.

శా. భావంబుం బరికింతు గాని, మఱి పైపై వేవి నీ వారయం
బో; వాబోయత కాన నెంగిలిఫలంబుల్ వెట్టఁగా నాఁడు, మే
లౌవిందుం బలె నారగించి తవి, యాప్యాయంబుగా; నిన్ను సం
భావింపం దగుకాన్క భక్తినుడు; రామా! యార్తరక్షామణీ. ౫౩

శా. కేయూరాదివిభూషణంబులను సుగ్రీవుండు దోతేర, సీ
తాయోషామణి వానో కావో యని, నీతమ్ముం బరీక్షింపు మం;
టాయాలోచన దోఁచులోపలను నీ దౌచూపు బాష్పాకులం
బాయెం; బోలిచె నూపురా లతఁడు; రామా! యార్తరక్షామణీ.

మ. ప్రియజాయావిరహంబు, కాంతమృతిఁ బ్రాప్తింపంగ, నెట్లేనియున్
సయిఁపన్ వచ్చును గాని, శత్రుకృత మైనం దుస్సహం; బందునన్
జయశీలుం డగునిన్నుఁ బోఁటి కది నిచ్చల్ అంపపుంగోఁతే; యె
న్నయినం దాన జనించు వేదనలు; రామా! యార్తరక్షామణీ. ౫౪

శా. కాకం బక్షిని బోలె నీచిలుకునం గాంతారవాసంబునం,
బైకం బెల్లును బాసె నీపలుకునన్ భార్యావియోగంబునన్,
గాఁకం దూలిచి లోకులన్ మనుచుతొల్కా.. రెట్టు, ల ట్లద్ది, నీ
కాకాలంబున దుస్సహం బగుట; రామా! యార్తరక్షామణీ. ౫౫

శా. కాకిం గోకిల యించుమించుగ నొకాకారంబునం దోఁచెడిం
గా; కంఠస్వర ముప్పు గప్పుర మనంగా నొప్పు నారెంటి; కిం
తే కా కా నవి గర్భశత్రు; లొకదానిం గేర కుండంగ నొం,
డొక న్నెల్లును, వాని కూడ్చితివి; రామా! యార్తరక్షామణీ. ౫౬

మ. కడగండ్లం దొలఁగింపు మం చెపుడు నీకాంతారవాసంబునన్,
బడుచుం దైన్యము, వేల్పు నేని నయినం బ్రార్థించుటల్ గానరా;
వుడుపం గోడులు నీకు, నీపయి నొకం డున్నం గదా వేఁడుకో;
లడ లన్నట్టిది నీకు వేడబము; రామా! యార్తరక్షామణీ. ౫౭

శా. వాలిన్ వృక్షమునాటునన్ నిలిచి చావం గొట్టుటం దక్క, నే
మాలిన్యం బరియేని వేఁ్రల్మడఁచి, యుష్మచ్చర్యలం జూపఁ గాఁ
జాలం; డందులధర్మసూక్ష్మత గనన్ శక్తుండు వాల్మీకి యే;
యాలిం దమ్ముని దాని, వాలి గొనె; రామా! యార్తరక్షామణీ. ౫౮

మ. తొలుతన్ నీదుపరాక్రమం బరసి, నీతో సఖ్యసఖ్యంబుచే
నలుకుం బాసి, స్వభార్యతోఁ బడసి రాజ్యం బన్నదారన్, బయిన్
జెలిమిన్, నిన్, దలపెట్ట కర్కజుఁ, డతిస్త్రీలోలుఁడై యుండ, నీ
యలుఁగుం దెల్పి తొలంచి తత్తగులు; రామా! యార్తరక్షామణీ.

మ. సరసీజాంతరకర్ణికాకృతిని హస్తంబందు నీముద్దుటుం
గర మొప్పన్, హనుమానుఁ డర్ణవము చుల్కం దాఁటి, గాలించి మా
పు రహస్యంబుగ లంక, సీతఁ గని, త్వన్ముద్రన్ సమర్పించి, క్రి
మ్మటి తచ్ఛిర్షమణిన్ నినుం దరిసె; రామా! యార్తరక్షామణీ. ౬౦

మ. ధరియించెం దనహస్తమందు, నిజచిత్తంబందు, నీముద్ర; య
బ్బురమే మారుతి యొక్కగంతున మహాంభోరాశి లంఘించు? టా
హారి సీతం గనుమాత్రతో మరలెనే? యాలంక, నీ లెంకలా
వరయం జల్పెను భస్మసాత్కృతము; రామా! యార్తరక్షామణీ.

మ. పరదారాపహృతిం బ్రతిష్ఠ చెడు; సంప్రాప్తించు నాపత్పరం
పర; సీతన్ విడు మన్న, నన్న సభఁ గోపం బెత్తి తన్ దన్న, నీ
దరిఁ జేరొ్కన్నవిభీషణుం దనుజు, నీతమ్ముం బలెం గన్నపు
ణ్యా! రఘూత్తంస! దయాపయోనిధివి; రామా! యార్తరక్షామణీ.

మ. ఎడఁబాటుం దవకీలి, క్రోధశిఖియుక్, హృద్వీథి మండించునీ
జడిపింపంగ, మహాజి నింద్రజి మహీంజక్ నిల్పి, ఖండింపఁగన్
మెడ, నబ్బంగరులేడివంటి పని దానిం దల్పలే కొందునీ
యడలుం, దెల్పి విభీషణుం దుడిపె; రామా! యార్తత్రాణచూడామణీ. ౬౩

మ. కలకుంగొడ్డట నెన్ని, యెన్నితడవల్ ఖండించె మన్నీల వా
పులెయల్ ముందటిరాముఁ, డన్నితల లీవుక్ రావణబ్రహ్మ వే
తలుగం గాంచితి, హృత్సుధాకలశవృత్తాంతం బెఱింగింప కే
మఱెఁ గానం దొలుతక్ విభీషణుఁడు; రామా! యార్తత్రాణచూడామణీ.

మ. వనవహ్ని ప్రతిమానశోకదహనజ్వాలావలీఢంబునం
దనపాయస్థితిఁ దావకీనహృదయంబం దొప్పువై దేహి, లం
కను దా నొక్కముహూర్త మగ్గి నిలువంగాఁ జాలు టబ్రంబె? య
య్యనలుండుక్ సతి నంటలేఁడు సుమ; రామా! యార్తత్రాణచూడామణీ.

మ. అరియాకుల్ బలె, నెంతవారలకునే నాపత్తులుక్ సంపదల్,
దిరుగం గాలము, వచ్చు వంతుమెయి; నేదిం గాద. యారెండిటం
దిర; మిక్కట్టులఁ గాచు ధైర్యమ యనక్ దృష్టాంత మా దీవ; శ్రీ
హరికిక్ నీకె ఘటిల్లెఁ గష్టములు; రామా! యార్తత్రాణచూడామణీ. ౬౬

మ. భవదంఘ్ర్యభ్యటనంబు గౌతమికి సంపాదించె భాగీరథీ
ప్రవరత్వంబు, బదర్యరణ్యముఖతీర్థశ్రేష్ఠతం దండకా
టవికిక్, హైమనగాదు లొందినప్రతిష్ఠన్ రామనామాద్రికిక్;
భవనాశంబు భవత్పదాంకనము; రామా! యార్తత్రాణచూడామణీ. ౬౭

మ. తనకుక్ విశ్రవసుండు తండిరి, పులస్త్యబ్రహ్మ తాతైన, దు
ష్టనిశాటుం డయి రావణుం, డఖిలవిశ్వక్షోభముం జేయుచుం
టను, వానిం దునుమాడి, బ్రహ్మవధ గానక్, రామలింగేశ్వరుం
డన సేతుస్థలి నిల్పి తీర్థ్వరుని; రామా! యార్తత్రాణచూడామణీ. ౬౮

మ. శివలింగంబుఁ బ్రతిష్ఠ సల్పితివి తత్సేతుస్థలిన్ భక్తి, వి
ష్ణ్వవతారప్రథితుండ; వీశ్వరుఁడు నిన్నాయాంజనేయాకృతిం
బవలున్ రేయి భజించు భక్తుఁ డగుచున్, భావింపఁ దత్త్వంబునం
దవిభేదం బగు మీకు నిర్వురకు; రామా! యార్తరక్షామణీ. ౧౯

శా. వేదోద్ధారక! మంథభూధరధరా! పృథ్వీసముద్ధర్త! ప్ర
హ్లాదోపాసిత! యాచనాపహృతబల్యైశ్వర్య! దుష్టేడ్వన
చ్ఛేదీ! శైవధనుర్విభంజనుఁడ! దుశ్చేష్టత్రిశీర్షాదిమ
ర్త్యాదప్రాణమరుత్ఫణిప్రదర! రామా! యార్తరక్షామణీ. ౨౦

శా. భల్లూకంబులచేత, వానరులచే, వారాశిఁ గట్టింపఁ గాఁ
జెల్లున్ వారధి యేనరాధిపతికిన్? సీతాపహారిం బగన్,
ముల్లోకంబులు గెల్చి విక్కు దనుజుం, బోకార్చి రాఁ గంటి శం
భల్లీలం బురి; కంబుజాక్షుఁడవు; రామా! యార్తరక్షామణీ. ౨౧

మ. సరి చూడం బొగలేఖ పైఁ దనరుభాస్వజ్జ్వాలతో, నట్లు ని
ల్పిరొ నాఁ, జిచ్చున నేకవేణి యగుచున్ వెల్గొంది, సౌశీల్య మె
ల్లరకుం దెల్పినసీతతోఁ, గనఁ బ్రజల్ బల్వేడ్క, విచ్చేసి తం
బరయానంబున నీ వయోధ్యకును; రామా! యార్తరక్షామణీ. ౨౨

శా. శ్యామంబై నవనీరదంబు నయనాహ్లాదంబు గావించున,
ట్లామోదంబు ఘటించు నుల్లమునకున్ ధ్యానింప నీమూర్తి; నీ
నామం, బాకృతిఁ గాంచి, నీకుఁ బిత యన్వర్థంబుగాఁ బెట్టె; నా
హా! మోహించిరి నిన్ మహామునులె; రామా! యార్తరక్షామణీ.

మ. వనభూమిన్ సరిగాఁ జతుర్దశసమల్ వర్తించి, వైదేహితో
ననుఁగుందమ్మునితో నయోధ్యకు మహాహ్లాదంబుతో వచ్చి నిన్
హనుమన్ముఖ్యవిభీషణప్రముఖులున్, నైకప్రభుల్ చుట్టి, జే
ఝయనఁ, బట్టంబును గట్టుకొంటి గద; రామా! యార్తరక్షామణీ. ౨౪

మ. భరతుం జేర్కొని పేరుకో నొరుని సాపత్న్యానుజుం గాంతుమే?
ధరణీరాజ్యముఁ జేతఁ దల్లి యిడ, నాతం డద్ది గైకోక, త్వ
ద్వరపాదూద్వయసేవఁ జేసి, తుదకుం బద్నాలుగేం డ్లైన, సం
బర మారం ద్వదధీనముం జలిపె; రామా! యార్తరక్షామణీ. ౨౫

మ. హనుమం బోలెడుభక్తుఁ డుండునె? మణీహారంబుఁ బట్టాభిషే
కనిమిత్తోత్సవవేళ, సీత వయివం గంఠంబునం బ్రేమమైఁ,
దన కింపైనవి రామవర్ణములు తద్రత్నంబులం గానరా
వని, యాభూషను ద్రోసి వేసె నఁట; రామా! యార్తరక్షామణీ.

మ. ప్రమదోత్కర్షమునం బ్రజల్ బ్రదుక, ధర్మంబుల్ నడన్ నాల్గుపా
దములన్, వ్యాధులు క్షామడామరము లుత్పాతంబు లేగోడు లే
క మనన్ లోకులు నూఱుహాయనములున్, క్ష్మ నేలవే రామ రా
జ్య మనంగాఁ బదొకండు వేల్ సమలు; రామా! యార్తరక్షామణీ.

మ. అవనీశుండు ప్రజాతతిం బలెనె వర్ణాచారధర్మంబులుం
దవ్వఁ బాలింపను; విద్వరంబు లొదవుం దదీప్తిఁ గాకున్న; శై
శవసంప్రాప్తను విప్రపుత్రకుమృతిన్, శంబూకునిం బొందఁ జే
యవె నీ వారసి దండకాటవిని; రామా! యార్తరక్షామణీ. ౨౮

మ. మనుజాధీశుఁడు లోకరంజనము సామాన్యంబుగాఁ జూడ, కి
చ్చను వర్తింతురి: ప్రజానుకూలతయె యుష్మన్ముఖ్యకృత్యంబు; ప
త్తనమం దైనజనప్రవాద ముడుపం, ద్వజ్జాయఁ, జూలాలి, న
త్యనఘం, జానకిఁ, గాన కంపితివి; రామా! యార్తరక్షామణీ. ౨౯

మ. పలుపూఁబోండ్లను బెండ్లియాడు టవనీపాలస్వభావంబు; నీ
వలె ముల్లోకములన్ వినంబడెడు, నెవ్వం డేకపత్నీవ్రతుం?
డిలు వెళ్లించుట సీతఁ, దత్ప్రతిమతో నీ వశ్వమేధంబు ని
ర్మలతం జేసితి వార్యసమ్మతిని; రామా! యార్తరక్షామణీ. ౩౦

మ. బ్రతు కంతఃపురమధ్యమందు, నిజకార్యస్థానమం దెప్డు యా
పితముం జేసెడుతేని, కెట్లగుఁ బ్రజాపీడల్ గ్రహింపన్ సము
ద్ధత? సౌఖ్యానకు సామె తయ్యెఁ గద త్వద్రాజ్యంబు; వేయేల? నీ
యతికష్టంబున కద్దియే ఫలము; రామా! యార్తరక్షామణీ. ౨౧

మ. అభియాత్యాశరభీతిఁ గాంచ వెపు డావం తైన; లోకాపవా
దభయం బెక్కుడు దోఁచు నీకడ; నయోధ్యం దత్ప్రజాసన్నిధిన్
శుభచారిత్రను సీతఁ గోరితి పునశ్శుద్ధిప్రమాణంబు; రా
మ భువిం జొచ్చెఁ దుదిం దదర్థమయి; రామా! యార్తరక్షామణీ.

మ. తనజన్మంబునకుం బ్రయోజన మసద్దైతేయనాశంబ కా
వున, నక్కార్యము నిర్వహిల్లుటను దా భూగర్భముం జొచ్చి, వ
చ్చినదారిం జనె దుష్ప్రవాదపుమిషన్ సీతామహాదేవి; నీ
మను వెల్లన్ విరహవ్యథం గడచె; రామా! యార్తరక్షామణీ. ౨౩

మ. కరుణం బొందె నొకో మహాపురుషునాకారం బలంచున్ మదిన్
స్ఫురియించున్ భవదీయ మైనచరితంబుం గాంచినన్; జానకీ
విరహం బొందకముందు తండిరిమృతిన్, భీమాజి సౌమిత్రి ము
మ్మరపుమ్మూర్ఛను నెంత వందురితి? రామా! యార్తరక్షామణీ.

శా. తారంబుల్ పగడాలు లో నగుమణుల్ తామగ్గి నై బుగ్గి, ని
త్యారోగ్యం బొనగూర్చు రోగులకు; నీవారాటముం బొందుచున్,
నీ రాజ్యప్రజకష్టముల్ దొలఁచి శాంతిన్ నేమముం గూర్చి; తా
హా! రా జన్నడి సార్థకంబుగను; రామా! యార్తరక్షామణీ. ౨౫

మ. మనుజుల్ దుష్టులబాధ తేండ్లకడ సామాన్యంబుగాఁ జెప్పికొం
డ్రినయం; బట్టులు మొఱ్ఱ వెట్టెడునె తిర్యగ్జంతు లెందేనియున్?
శునకోక్తిన్ విని శిక్ష చేసితివి భిక్షున్; నీ మహీపాలనం
బనుకూలంబు సమస్తజీవులకు; రామా! యార్తరక్షామణీ. ౨౬

శా. ఏనాఁ డేలెనొ భారతక్షితి, చిరం బేకాతపత్రంబుగా,
నానందాంబుధి నీఁద భూప్రజ, లయోధ్యం బొల్చి నీమూర్తి, పే
రీనాఁ డట్టులె హృత్ప్రపంచ మఖిలం బేలున్, రసజ్ఞోరుస
మ్మానాస్థానిని గొల్వుదిద్ది; రఘురామా! యార్తరక్షామణీ. ౧౭

శా. నీయారణ్యనివాసపుంగుఱుతులన్ నేఁడుం గనుంగొం; డ్రి వే
వా? యేకం బగుదృక్కు వాయసమునాస్యంబందు, నంభోధి న
త్యాయామం బగు సేతు; వివ్వి సతమున్ ద్వద్దివ్యతామానుష
త్వామోఘం బెఱిఁగింప సాక్షులును; రామా! యార్తరక్షామణీ.

మ. బహుధా నీహృదిఁ జేసె వేదనలపాల్ పాపిష్ఠుఁ డా రావణుం;
డహితున్ వానిని బుత్రమిత్రసహితం, బట్లాహవక్షోణిలో
నిహతుం జేసి, తదుగ్రవిక్రమములన్ విం చెంతొ శ్లాఘించి; తీ
వహియుందుం గుణమే గ్రహించెదవు; రామా! యార్తరక్షామణీ.

మ. తలిదండ్రుల్ గలబిడ్డలుం బలెను భక్తవ్రాత, మేభార మా
దల లేశంబును లేక, లోకమున సీతామాత, నీ విర్వురున్
గల రన్నమ్మిక, నోలలాడుచు మహానందాబ్ధి, జీవించుఁజు,
మ్మలజ ల్లన్న వెఱుంగ కెల్లపుడు; రామా! యార్తరక్షామణీ. ౨౦

మ. అమరజ్యేష్ఠముఖార్థితా! దశరథజ్యాభర్తసత్పుత్ర! సం
యమియాగారిసుబాహుజీవహా! యహల్యాశాపరూపఘ్న! శ
ర్వమహేష్వాసనభంజనా! జనకజాప్రాణేశ్వరా! జామద
గ్న్యమనోగర్వహాశౌర్యధుర్య! రఘురామా! యార్తరక్షామణీ.

శా. నీచారిత్రము క్షీరనీరధి; యటన్ నీసద్గుణంబుల్ మణుల్;
నీచుల్ రాక్షసు లందులో మకరముల్; నీవే మహావిష్ణు వం;
దాచంద్రానన సీత తత్తనయ; నే నాసక్తిమైఁ దద్రసం
బాచాంతిం బొనరించుచుం దనియ; రామా! యార్తరక్షామణీ.

మ. మును పల్కించితి నందనందనశతంబున్; భక్తచింతామణీ!
యని పాడించితి వెన్కఁ; గష్టమునఁ గృష్ణా! యాపదుద్ధారకా!
యని నుడ్వించితి పిమ్మటన్; ముదిమి సర్వాఘాపహం బౌట, న
న్ననిపింతీభవదాఖ్య తారకము; రామా! యార్తరక్షామణీ.

మ. ముదిమిన్ వెండియుఁ దోఁచు శైశవగుణంబుల్ దేహి, కన్మాట ద
ప్పదు; చిన్నప్పుడు నీదుమ్రోలఁ జిఱుతల్ వాయించుచున్ గొంచెపుగాఁ
బదముల్ వాడుచు సల్పితిన్ భజనమున్; వార్ధక్యమం దీగతిన్
బదముల్ నీవి భజింతు మత్కవిత; రామా! యార్తరక్షామణీ. ౯౪

మ. నరలోకప్రభుకొల్వు సల్పి బలిమిన్, మంత్ర్యాయవున్నాళ్ళఁ, ద
ద్వరలాభంబును బొందుచున్, ముదిమిఁ దద్వాత్సాదంబులం గొల్చెదం,
బరలోకప్రభు వౌట; నీకొలువునం బాటిల్లినన్ మెప్పు, నే
మరలం గొల్చుట గల్గ దేప్రభువు; రామా! యార్తరక్షామణీ. ౯౫

మ. చరమావస్థను గాశిఁ బ్రాణి, కుడిపార్శ్వం బెత్తుఁ బైకందు; ర
క్కరణిం దారకనామ! వృద్ధదశ రాఁగా, గౌతమీతీరస
త్పుర మాహారాజమహేంద్రమందు హృదయంపుందమ్మి నీవంకకున్
మరలెన్; సంసృతితంతువుం దునుము; రామా! యార్తరక్షామణీ.

మ. అపురూపంబుగ వేలు లక్షలును సప్తాహాదులన్ రాణ్మహేం
ద్రపురంబందు భజించుపావనభవన్నామంబు నాలించి, శే
లు పవల్గుం బ్రతిగేహమం, దెలమి స్త్రీలుం బూరుషుల్ గొల్చునీ
యపవర్గప్రదపద్యయిం దెలుతు; రామా! యార్తరక్షామణీ. ౯౭

శా. రామా, లక్షరమాలయం దతిపవిత్రంబుల్, మహోత్కృష్టముల్;
నామంబై భవదీయ, మెల్లకడలన్, మాక్షీకగోక్షీరద్రా
క్షామాధుర్యధురీణతన్ బ్రజలనాల్కల్ నిచ్చ రంజించు, చా
పా! ముక్తిం జలుపుం గరస్థమవి; రామా! యార్తరక్షామణీ. ౯౮

మ. వయసున్ హాయిగ భోగభాగ్యవిభవైశ్వర్యాదుల
డయినన్, లోకులకష్టనష్టముల నెట్లాతం డెఱుం
డు? యువత్వంబుననుండి యిక్కటులు గోడుల్ గ
శయ మొందన్ గుయి వెట్ట నీకడను; రామా! య

మ. హృదయస్థుం డగునీదుసమ్ముఖమునం దే నేల
బదముల్ దిన్నగఁ దెల్పలేనిదెసకుం బా లయ్యె
త్పదముల్ గొల్చుట చిత్తశాంతికొఱకున్, భద్రా
ర్మద! తల్లాభము సంఘటింపఁ గదె; రామా! యా

మ. ఒకయూ, లొక్కలుఁ, గొక్కప, ల్కనుప్రశంసోక్తి
లికవే ల్పెవ్వఁడు నీవె కాక? బొమకల్కిం, గాకి
లికిఁ దమ్మిం, డిట సాకిరుల్; భవము దూలింపన్
యకు భక్తిం గొలుతుం; దృతీయ మిదు; రామా!

శా. పాపాల్ గొన్నిటి, బుద్ధిపూర్వకముగాఁ, బైప్రేర
క్యాపత్తుల్ మరలింపఁ గొన్నిటి, నిటుల్ నైకప
మాపుర్ రే పొనరించి, నేఁడు, మయిపై మైలం
నాపంబుం బలెఁ గంటి నీపదము; రామా! యార్త

శా. కైకేయీగుణదూషణోక్తులు, భవత్కార్యప్రశ
దాఁకన్ నీచెవి కొప్పికోమిఁ, బరనిందాత్వస్తుతు
నీకుం గామి యెఱింగియుం జరిత, నిన్ మెత్తున్ న
చాకృత్యంబు క్షమింపు దీనుఁడని; రామా! యా

మ. వ్రతియాగంబును గాచుటో, భవధనుర్భంగంబు
పితృవాక్యప్రతిపాలనార్థ మడవిం బె క్కేండ్లు వర్తి
సతికై సంభ్రమ గట్టి శాత్రవుతలల్ చక్కాడుటో
ల్యతభక్తప్రజఁ బ్రోచు టేభరము? రామా! యా

మ. గుడులుం, గోపురమండపంబులును, నీకున్ సత్రముల్ సావడుల్,
తోడవుల్ లోనుగ నెన్నియో పరమభక్తుం డౌచుఁ గల్పింప, నె
క్కుడువెచ్చించుటఁ బాదుషాహిధనమున్, గోల్కొండలోనం జెఱం
బడునీదాసునిగాసి మానుపవె? రామా! యార్తరక్షామణీ. ౧౦౫

మ. ధనమున్ రక్షణసాధనం బనియె కాదా, లక్ష్మిఁ బెండ్లాడి ప్రో
తనపాయస్థితి? విష్టపత్రయకుటుంబా! శక్తుఁడే నిర్వహిం
పను సంసార మ్మకించనుండు దినమేన్? భక్తాళి నిప్పచ్చరం
బను ఘోరాపద కంటఁ బెట్టకుమ; రామా! యార్తరక్షామణీ. ౧౦౬

మ. హాలసంబంధము నీకు, నీయనుఁగుటిల్లాలైనవైదేహికిం
గల దంచున్ వినవచ్చినందునను, నేఁ గావించెద్దం డెందవుం
బొలమున్ నాయది నీయధీన; ముచితంపుం దోహదం బిచ్చి, ని
ర్మల; పండింపవె ముక్తిపంటు; రఘురామా! యార్తరక్షామణీ. ౧౦౭

మ. భవదీయామలనామవర్ణములు నేఁ బత్త్రంబుపై వ్రాసి రెం,
డవి నీలంబులు యుష్మదద్భుతమనోజ్ఞాకారభావంబుతో
సవిశేషం బగుభక్తిఁ గాంచుతఱి, బాష్పం బస్మదానందసం
భవ మయ్యెం బ్రతిబంధకం, బకట! రామా! యార్తరక్షామణీ. ౧౦౮

శా. దైతేయారివి మర్త్యుఁడైతి వని, నిన్ ధ్యానించుచుం గూర్కఁ, బ్రేఁ
గై తోఁచెన్ క్షణ మస్మదీయ మగుకాయం బర్ధరాత్రింబు; మ
చ్చేతోబ్జంబునఁ జొచ్చి తీ వనుచు నేఁ జింతించి, నాలోన వే
లాతీతం బగుహర్ష మొందితిని; రామా! యార్తరక్షామణీ. ౧౦౯

మ. స్వరముం బ్రాణిఁ ద్యజించి యోష్ఠ్యము, హరిశ్చంద్రేట్చరిత్రన్ నినుం
దొరఁ గావించి రచించి కొంత, యది యెందో నష్టమై పో, భవ
చ్చరితం గూర్చినకుందమాల యనుదృశ్యంబుం దెలింగించి, నే
మరలం బల్కితిఁ దృప్తినొంద కిది; రామా! యార్తరక్షామణీ. ౧౧౦

శా. నీనామంబు గలంతకాలము నిలం దీపింపు మీనీకృతిన్;
భానుండున్ సితభానుఁడున్, భగణముల్, పంచోరుభూతంబులున్,
గానన్ రానిమహాలయంబుతఱిఁ, దగ్గాఢాంధకారంబునం
దైనన్ నామము నీది పొన్పడదు; రామా! యార్తరక్షామణీ.౧౧

శా. నీతోఁపించినరీతిఁ బల్కితిని బున్నెం బబ్బఁ, బాపంబు వో,
నోతంట్రీ! తొలుకబ్బముం జదివి, యార్యుల్ వల్క నాలించియున్,
జేతోహ్లాదులు త్వచ్చరిత్రలు; కృపం జేకో మదీయం గృతిన్,
ఖ్యాతంబుల్ గలవే, యి దే లనక; రామా! యార్తరక్షామణీ.౧౨

మ. వరవర్ణాదిమహాన్వయాబ్ధివిధు సుబ్బారాయవాణీసుధా
ఝురసమ్మిశ్రభవత్పవిత్రచరితస్వాదిష్టసిద్ధౌషధం
బురసంబున్ భవహంబుఁ గోరెడుజనంబుల్ నిత్యజీవంబునం
బరమానందముఁ బొంద, నీ వరము; రామా! యార్తరక్షామణీ.

మ. శకవర్షంబుల వేదభూతవసుభూసంఖ్యం దదాంగీరసన్
మకరంపున్నెలఁ గృష్ణపక్షదశమిన్ మందాఖ్యవారంబునం
దొకపద్యంబు రచించి, మాసమునకున్ యుష్మత్కృపాలబ్ధి నీ
యకలంకార్థకృతిన్ ముగించితిని; రామా! యార్తరక్షామణీ.౧౪

మ. పరమప్రేమను మాత సీత తసగ్రీవంబెట్ట ముక్తామణీ
సరమున్, మున్ మరుదాత్మజుం డరసి, మెచ్చఁ డయ్యె నం చందు;రీ
సరి, నూటుం బదునాటు పద్యమణులన్ పంస్యూతముం జూచెనా,
హరివర్యుం డతఁ డేమి చేసెడునొ? రామా!యార్తరక్షామణీ.౧౫

---

౧౧౦ పద్యమునకు పాఠాంతరము—

మ. చరితం బాదిమచక్రవర్తిది నిరోష్ఠ్యమ్ముంగ, మున్నె నినుం
దొరఁ గావించి రచించి కొంత, యది యెందో నష్టమై పోఁ ద్వదు
త్తరవృత్తోత్తమకుందమాల రసవంతంబుం దెలింగించి, బా
మ్మల భక్తిన్ శతకం బి దల్లితిని; రామా! యార్తరక్షామణీ.

మ. జననీ! త్క్షానుత! మంగళంబు; భరతా! శత్రుఘ్నుఁడా! లక్ష్మణా!
హనుమా! యంగద! జాంబవంత! రవిపుత్రా! నీలుఁడా! మంగళం;
బనఘుస్వాంత! విభీషణా! దనుజరాజా! మంగళం; బార్తులక్
మనుపం బుట్టిన శ్రీశ! మంగళము; రామా! యా త్తరత్నామణీ.౧౧౮

గద్యము.

ఇది శ్రీపరమేశ్వర ప్రసాదసమాసాదిత సరసకవితాధురంధర, పండిత
ప్రకాండపరిషద్బహూకృత, 'కవిశేఖర' 'సూక్తిసుధానిధి' బిరు
దాంకిత, వడ్డాది సాధువంశక్షీరనీరాక రాచ్చనామాత్య
పౌత్ర, హారితసగోత్ర, పవిత్రగుణకదంబలక్ష్మాంబా
గర్భశుక్తిముక్తాఫల, సూరపరాజప్రధానతనూ
భవ, విబుధవిధేయ సుబ్బారాయనామధేయ
ప్రణీత మాత్తరత్నామణి
సంపూర్ణము.
రామార్పణము
శ్రీరస్తు.

ఆంగీరస సం॥ మాఘ బ॥ ౧౦ ఆదివారము. క్రీశ.
౧౯33 పిబ్రవరు ౧౯ తేది.

26153
25.3.73

భ_క్తిచింతామణి 22 వ కూర్పులోఁ జేర్పఁబడనున్నవి.

మ. కరుణాసాగర! కామితప్రద! జగత్కల్యాణసంధాత! దు
స్తరసంసారసముద్రతారక! విపద్గాఢాంధకారప్రభా
కర! సర్వామయశోకనాశకర! రాగద్వేషమోహాపహా!
స్మరణక్షాళితపాపపంక! పరమాత్మా! భ_క్తిచింతామణీ. ౧

మ. కులశైలోన్నతి తోడుగాఁ, బృథుతమక్షోణీరుహశ్రేణియా
దల లూర్ధ్వంబుగఁ జాఁగి సాఁగి, నడుమం దా మాఁగుఁ,గా కభ్రపుం
గొలఁదిం గాంచునె? దేవ! నీమహిమ వాకోలేరు సు మ్మెంత లెం
త, లటుల్ మూకత గంద్రు గాని; పరమాత్మా! భ_క్తిచింతామణీ. ౨

మ. నలుసంతైనను, జిమ్మచీఁకటిని గెంటం జాలు దీపంబు; పె
న్వెలుఁగీ వుండనిచోటు లేదు గద! తండ్రీ! పాయ దేమీ యిరుల్?
తలఁపం జోద్యము మాయ నీది; వెలుఁగుం దాఁచుం దమోరాశిలో;
వెలికన్ గానఁగ లేదు నీదుపృథుదీప్తిన్; భ_క్తిచింతామణీ. 3

మ. రవిరశ్మిన్ బుర దెండ దేని, పవిధారం గొండ భేదిల్ల దేన్,
దవకీలిన్ వని గాల దేని, జడివానం జిచ్చు చల్లాఱదేన్,
దివియం జీఁకటి మాయ దేని, లత హేతిం ద్రెవ్వదే, నీశ! పా
య వఘంబుల్ నినుఁ దల్పనాఁ జనను; మునీడ్యా! భ_క్తిచింతామణీ.

మ. నలుపై తెల్పయి యొప్పునిర్వెడల గంటల్ మ్రోఁగు సన్నంపుటా
కు లసంఖ్యంబులు గల్గుచక్రము నిటుల్ గుట్టుండవా త్రిప్పికొం
చలపుల్ వేసట లేక యాడుకొనె? దారా! భూరు లేంన, నీ
తలఁ గానన్ నర; విశ్వరూపుఁడ! యనంతా! భ_క్తిచింతామణీ. ౫

మ. దివముల్ నీదుకిరీట మంచు, నచటం దీపించుతారాళి త
న్నవరత్నప్రకరం బటంచుఁ దలఁతుల్, బ్రహ్మాండపుంజక్రవ
ర్తివి, సర్వోన్నతమూర్తి వౌటను; మహాదేవా! జగత్కోటులం
బవలున్ రే కొలు విచ్చి యేలెదవు ప్రేమన్; భ_క్తిచింతామణీ. ౬

మ. అడవుల్ ఘోరమృగాకులంబులు మహోద్యానంబు, లాభీలముల్
గడలుల్ బాడబవహ్నిగర్భములు కేళాకూళు, లుత్తుంగముల్
బెడగొండల్ బహురత్నకాంచనఖనుల్ వే పెన్నిధుల్ నీకు, ను
ల్లడ తారాపథ, మీశ! నీకొలువుసాలల్; భక్తచింతామణీ ౭

మ. పిడుగుల్ బిట్టడరించు నభ్రము; మహావృక్షోరుసౌధాదులం
బడఁద్రోయుం బెనుగాలి; కీలి సలుపున్ భస్మంబు వేశ్మాళి; ముం
చెడుఁ దీరస్థపురంబు లబ్ధి; ధర కుక్షిం దేశముల్ పూడ్చు; నీ
నడుమన్ మ మ్మిడి ప్రోతు; వెం తరు!దనంతా! భక్తచింతామణీ.

శా. స్వాతంత్ర్యం బిడ కేని కొక్కలవముం, బద్మాళ్లు లోకంబు లీ
వే తేజఃక్షమ లూని యేలెదు గదా యేకాతపత్రంబు గా;
భూతంబుల్ దలఁ దాల్చి నీముదల సల్పున్ స్వస్వకృత్యంబులన్
భీతిన్, విశ్రమ మొంద కొక్కత్రుటి యేనిన్; భక్తచింతామణీ.

మ. బుడగల్ వోలె నుడుల్ దనర్చెడుతమోంభోరాశి నిర్మగ్న మై
జడతం జేష్టలు దక్కి స్రుక్కుజగముం జాగ్రత్తఁ గాపాడి, య
య్యెడరుం బాపను, గుంభసంభవనిభోత్కృష్టప్రభారాశిరా
కడ గల్పించెడుదేవ! నిన్ దెలుతు వేగన్; భక్తచింతామణీ. ౧౦

మ. నిదురం గల్పన సేయ కుండితివయేనిన్ రేలు పుచ్చంగఁ జా
లుదుమే మేము? దయాపయోధి! యెటు లాలోచించితో, యీశ్వరా!
సదుపాయంబులు ప్రాణికోటుల సదా సౌఁకంగ? నీయోరుపా
టెది గన్నం బరమాద్భుతంబు గద!; తండ్రీ! భక్తచింతామణీ. ౧౧

మ. జనముల్ వెల్గునఁ, జీఁకటిం బగలు రే, స్వమ్ముల్ నవ్యాయం పెట్టుచుం
బనులుం గూరుకు మాని, జాలము సినీమా లేల వీక్షింప? నీ
కనుకట్టుం గలలుం గనుంగొని చెలంగన్ రాదె? కోట్యంశ మై
న, నజా! యుండలివింత యందుఁ గన నౌనా? భక్తచింతామణీ.

మ. పవ లెల్లం బనిచేసి బొగ్గులను జంబాలంబునం గూలికిం,
వః దివసాంతంబున శుభ్రతోయమున శుద్ధిం గాంచి నిద్రించుమా
నవులం గానమె? పాపి మోక్షసుఖముం బ్రాపించు నేచింత లే,
కవసానంబున నిన్ స్మరించి; పరమాత్మా! భక్తచింతామణీ. ౧౩

మ. సమకూరంగఁ ద్వదానుకూల్యము, మహాశత్రుండు మిత్రుం, డధ
మ ర్మము ధర్మంబు,విషంబు పథ్య,మగు;యుష్మత్ప్రాతికూల్యంబు ప్రా
ప్తము గా నౌ నటు తద్విపర్యయము; దేవా! యీభవార్ధిన్ భవ
త్సుముఖత్వం బనిశంబు వేఁడుకొను చుందున్; భక్తచింతామణీ.

మ. పొడమిం దప్పున నిప్పు, నిప్పునఁ దదప్పున్; మంచినే చెడ్డగాఁ
వః జెడుగున్ మంచిగ మార్ప నేరుతువు; త్వచ్చిత్తానుసారంబు గా
నడుచున్ విశ్వము; దుర్ఘటార్థఘటనం దక్షుండ వీ వంచు, నీ
యడుగుల్ వట్టితిఁ; బాపిఁ, బాపు మఘు; మీశా! భక్తచింతామణీ.

శా. ఆకాశంబునఁ గాలచక్రమును బ్రహ్మాండంబునం ద్రిప్ప, దే
వః వా! కల్పించితి సూర్యచంద్రులను; బిండాండంబునన్ వారి నా
ద్యాకారంబున నాస నిల్పి; తెవు డత్యాశ్చర్యముం గూర్చెదున్
నాకున్ నీద్వివిధాండసర్జన; మఖండా! భక్తచింతామణీ. ౧౬

వః శా. కాలంబో, గ్రహచారమో, ప్రకృతియో, కర్మంబు మో, నీమహా
జాలంబో, మఱి యన్యమో, తెలిసికో శక్యంబు గా దేదియో,
మేలుం గీడు, సుఖంబు దుఃఖ, మరు దిమ్మెఁ గూర్చు చాకస్మిక,
మ్మేమ్మలో కాళిని ద్రిప్పు; గుహ్య మిది; స్వామీ! భక్తచింతామణీ.

వః మ. ఘటనల్ నీవి నిగూఢభావము; లెఱుంగన్ రావు, మమ్మెవ్వి ప్రో
చుటకో, యేఁచుటకో? యొకండు కనుకోఁ, జోద్యం బిఁకొక్కం డుకాఁ
బటుమాయాబహుళాంధకారమున, దేవా! జీవులం బెట్టె దే
మిటికిం జాలి యి? యేమి లీల యిది? స్వామీ! భక్తచింతామణీ.